# ఓ నీలి కథ



నువ్వు చూపించిన ‘దయ’ నీ ‘ఎదలో’ ఇనపముల్లయి గుచ్చుకుంటే...

నీ మనసులోని ‘ఊహ’ చిత్రం రాక్ష త్రమై నిన్ను వెక్కిరిస్తే...

ఇలాగే జరుగుతుంది.

నేను బస్సెక్కిన దగ్గర్నుంచి గమనిస్తున్నాను నా ముందు సీట్లో కూర్చుని ఉన్న జంటని...

ఎంత నెమ్మదిగా...తలలు అంటించుకుని మాట్లాడుకుంటున్నా వాళ్ళ మాటలు గుసగుసగా నాకు వినిపిస్తూనే ఉన్నాయి...

ఆ అమ్మాయికి నిండా పదహారేళ్ళుకూడా లేవు. అప్పుడే విరిసిన నందివర్ధనం పువ్వంత స్వచ్ఛంగా, అమాయకంగా ఉన్నది. దేనికో విపరీతంగా భయపడుతున్నట్లు ఆమె కనురెప్పలు చంచలంగా కదులుతున్నాయి....


“కమల్! నిన్ను నమ్మి, అందర్నీ ఒదులుకుని వచ్చేస్తున్నాను. ఇహ నేను తిరిగివెళ్ళలేను. ఆ ఊరిమొహం “నావారి మొహం జన్మలో ఇంకోసారి చూడలేను నువ్వు...నువ్వు నన్ను మోసం చేస్తే...నాకు చావే శరణ్యం” బేలగా అంటోంది అమ్మాయి.

“హుమ! ఎందుకంత అపనమ్మకం నీకు? నా ప్రాణం పోయినా నిన్ను మోసం చెయ్యను. విజయవాడలో దిగేసి, అక్కడినుంచి బొంబాయి వెళ్ళిపోదాం. మనవాళ్ళ మొహాలు అక్కడ మనకు కావాలనుకున్నా కనపడవు. అనవసరంగా భయపడకు” బుజ్జగింపుగా అంటున్నాడు ఆమెపక్కన కూర్చున్న కమల్ అనే కుర్రాడు...

ఈ అమ్మాయి ఇంట్లోనుంచి లేచిపోయి వచ్చిందా!

ఈ వయసుకే ఈమెకో ప్రేమికుడు...వీడితో లేచిపోవటం!

రానురానూ ఈ ఆడపిల్లలింత ఇన్నోసెంట్లుగా...మూర్ఖులుగా తయారవుతున్నారేమిటి?!



# ఆదారి సావిత్రి

ఏంచేస్తారు ఆ పిల్లని?

ఎందాకా పారిపోతున్నారా!

ఆ పిల్ల పసివయసు అక్కడ ఏ "కామ తిమిరా"లోవున్న పదిమంది కామాంధుల తొక్కిసలాటకింద నలిగి నలిగి నాశనమై...

నో!

నా కళ్ళెదురుగా జరగబోతున్న ఘోరాన్ని ఎలాగైనా ఆపితీరాలి.

ఆ అమ్మాయిని చూస్తుంటే నాకూతురు గుర్తొచ్చి మనసునీరైపోతోంది...

ఎక్కడినుంచొచ్చారు వీళ్ళు?

అడిగితే...అడ్రస్ చెపుతారా?

చచ్చినా చెప్పరు. అసలు వీళ్ళననుమానిస్తున్న విషయం చూచాయగా తెలిసినా కళ్ళముందు నిలవకుండా పారిపోతారు...

విజయవాడ దగ్గరకొచ్చేస్తోంది...

ఎలా...ఎలా...?!

నా ఆలోచనలు ఎక్కడో ఓ చోట త్వరగా తెగకపోతే లాభంలేదు...

పోలీసుల సహాయం కోరితే?

వాళ్ళయితే నయానభయాన వీళ్ళ అడ్రస్ కనుక్కుంటారు. అప్పుడీ పిల్లను తీసికెళ్ళి వాళ్ళ వాళ్ళకప్పగించి రావచ్చు.

అంతే! నేనొక్కడినీ వీళ్ళనేం చెయ్యలేను...

*　　　*　　　*

"ఎక్కడున్నారు వాళ్ళు?" అన్నారు పోలీసులు.

"రైల్వేస్టేషన్‌లో త్వరగారండి" ఖంగారుగా అన్నాను. మేమెళ్ళేసరికి హేమ, కమల్ ఇంకా ప్లాట్‌ఫాం మీదే ఉన్నారు.

"అదుగో! వాళ్ళే!" రిలీఫ్‌గా అన్నాను.

"నెమ్మదిగా అడ్రస్ కనుక్కొని నాకు చెపితే" ఆ అమ్మాయిని నేను జాగ్రత్తగా

వాళ్ళు వాళ్ళకప్పజెప్పుతాను." పోలీసుల వెన్నంటే ఉన్నాను నేను.

ఓసారి విసుగ్గా నావంకచూసి "నువ్వేంయ్యా ఇంక, మేం చూసుకుంటాంలే వా సంగతి." అన్నారు వాళ్ళు నిర్లక్ష్యంగా.

చేసేదిలేక స్టేషన్ బయటకొచ్చి నెమ్మది నడవసాగాను...

వాళ్ళిద్దర్నీ పోలీసుల కప్పగించి వెధవ పని చేశానా నేను?

అన్యమనస్కంగా దుర్గాభవన్‌లోకి నడి మీల్స్ టికెట్ తీసుకుని లోపలికెళ్ళాను...

"హలో ప్రభాకర్! ఎప్పుడు రాక?" తెసినతను కనపడి జిడ్డులా తగులుకోటంతో రెండు గంటల కాలం నా ప్రమేయంలేకుం గడిచిపోయింది. అతనెళ్ళిపోయాక హేమ, కల్ మళ్ళీ నా ఆలోచనల్లోకి జారబడ్డారు...

లాభంలేదు! ఓసారి పోలీస్ స్టేషన్‌కె వాళ్ళని చూస్తేనేగానీ మనసు నిలిచే లేదు. అప్పటి ఆవేశంలో తీసుకున్న నిర్ణయం తప్పేమో అనేభావం నన్ను తొలిస్తోంది...

మళ్ళీ అదోలాంటి ఉద్రేకం నన్ను కమకుంది. ఎవర్నీ లెక్కజెయ్యకుండా హడావిడి పోలీస్‌స్టేషన్‌లోకి దూసుకెళ్ళిపోయాను.

అక్కడ కనపడ్డ దృశ్యం నా మనసు జలదరింపజేసింది.

"ఆ అమ్మాయేమయింది? కమల్ ఏడుస్తున్నాడేమిటి? అతని ఒంటినిండా ఆ దెబ్బలు ...రక్తం...అతను పిచ్చివాడిలా...ఉన్నాడిలా...

ఏమిటిది? ఏంచేశారు వాళ్ళని?" ఆవేశంగా అరిచాను. కమల్ కళ్ళు దెబ్బతిన్న పులి కళ్ళలా మెరిశాయి...

"సార్...చూశారా మీ నిర్వాకం? మా దారిన మమ్మల్ని వెళ్ళనిస్తే కొన్ని రోజులయినా హాయిగా బ్రతికేవాళ్ళం. ఆ తరవాత బ్రతకలేకపోతే చచ్చే వాళ్ళం ఇద్దరం కలిసి ఒకేసారి.

ఆ పిల్లమీద మీకంత సానుభూతి ఒలికిపోయినప్పుడు ఇంకో మార్గమేదయినా చూడలేకపోయారా?

మమ్మల్ని మీ ఇంటికి తీసికెళ్ళి మాకో దారి చూపించటం చేతకానప్పుడు, మాపాటికి మమ్మల్ని వదిలెయ్యాల్సింది.

పెద్ద...మానవతావాదిలా పోలీస్ రిపోర్టిచ్చి వాళ్ళని మా మీదికి ఉసిగొలిపారు...

వాళ్ళు మమ్మల్ని లాక్కొచ్చి, నీ ప్రాణాధికమైన హేమ ను నీ ఎదురుగానే... పూలమొక్కమీదికి పశువుల మంద ఎగబడ్డట్టు తెల్లవార్లూ రాక్షసంగా చెరిచారు.

నా హేమ చచ్చిపోయింది సార్!

దారుణమైన హింసననుభవిస్తూ, గుండెపగిలి చచ్చిపోయింది.

ఆమెను తెచ్చివ్వగలరా మీరు?

వికసించబోతున్న మా జీవితాలని మీ అవివేకంతో నేలకూల్చారు...

మీరే...మీరే ఈ నాశనానికి కారకులు."

ఒక్కసారిగా బరేస్టయిపోయి, హిస్టీరిక్‌గా అరుస్తూ...ఏడుస్తూ స్పృహతప్పిపోయాడు కమల్.

నా గుండెలమీద సమ్మెట్లతో మోదుతున్నట్లుగా ఉంది...

ఏం పనిచేశాను నేను!

అతనన్నట్లు...ఎలాగో నచ్చచెప్పి, వాళ్ళని నాతో తీసికెళ్ళకూడదూ?

పోనీ... నోరుమూసుకుని ఊరుకోగూడదు? తన రక్షణలో ఉన్న 'చేను'ను మెయ్యటమే సహజ గుణంగా మార్చుకున్న ఈ ఎర్రటోపీ కంచె గురించి తెలిసుండికూడా నేనంత తెలివి తక్కువగా ఎలా ప్రవర్తించాను?

"మీరే... మీ తొందరపాటువల్లే హేమ చచ్చిపోయింది..."

ఆగ్రహంతో కూడిన కమల్ అరుపులు...ఏడుపు ఇప్పటికీ నన్ను వెన్నాడి వేధిస్తూనే ఉన్నాయి...

బహుశా...కమల్ కూడా...ఏ లాకప్ మరణానికో...?!

# జోహారు, జోహారు ఆరంభశూర!

వాడికి
సుదీర్ఘమైన సముద్రతీరం ఉన్నా,
అందమైన కొండకోనల సముదాయం ఉన్నా,
సమృద్ధ జీవ నదీ ప్రవాహం ఉన్నా,
గొప్ప సారవంతమైన మాగాణీ ఉన్నా,
జాతీయ సంపదలో చెప్పుకోదగ్గ భోగం ఉన్నా,
విశ్వవిద్యాలయ కళాశాలలకు లోటులేకున్నా,
నన్నయ్య, తిక్కన మొదలు గురజాడ, శ్రీశ్రీ వరకు
కవి సాహిత్య సంపద ఉన్నా,
ఎందుకో తెలుగవాడు వట్టి దివాలాకోరు!
ఎందుకో తెలియదు కాని
ఎలా అంటేమాత్రం చెప్పగల్ను!!
పుస్తకాలు, డబ్బు, తెలివి, మాస్టర్లు
ఉండి కూడ ప్రతిసంవత్సరం
పరీక్ష తప్పే చవట విద్యార్థిలాగ-
బ్యాంకులో డబ్బు మూల్గుతున్నా,
ఎలా వినియోగించాలో తెలియని
మూర్ఖపిసినారి గాడిదలాగ-
సమర్థవంతమైన ఉద్యోగులు ఉన్నా
మంచి ఫలితాన్ని చూపించలేని
ఎర్రిబోసి అధికారిలాగ-
తెలుగువాడు వట్టి దివాలాకోరు.

యమ్. సుబ్బారావు.